

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 10, నవంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## నిర్బంధాలతో ఎన్నికల్లో
# గెలవలేరు

- ఓటమి భయంతోనే కాంగ్రెస్ నేతలపై ఐటీ దాడులు
- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి
- క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్..
- నామినేషన్‌కు హాజరైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నిర్బంధాలు ఐటి దాడులతో కాంగ్రెస్ గెలుపును ఆపలేరని, తద్వారా విజయం సాధించలేరని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తన క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా వెళ్లి ఖమ్మం రూరల్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి పాలేరు నియోజకవర్గం అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల నుండి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన నివాసాలపై ఈడీ, ఐటి దాడులు ప్రారంభించింది. గురువారం ఉదయం 10.30 గంటలకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందని



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందే ప్రకటించిన విషయం తెలిసిందే. అకస్మాత్తుగా గురువారం ఉదయం 3 గంటల సమయంలో ఐటి అధికారులు సోదలు నిర్వహించేందుకు రావడంతో కాంగ్రెస్ శ్రేణులు మిగతా 2లో..

## జలగంకు వచ్చిన అవకాశం
# నాకు రాబోతుంది

- మధిర బిడ్డగా నన్ను నాలుగోసారి ఆశీర్వదించండి
- ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుపడతాను
- నెల రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతున్నది
- కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిర దశా దిశా నిర్దేశించేదిగా ఉండాలి
- బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దంచడానికి దించడానికి ప్రజలు రెడీ
- మధిరలో భట్టి విక్రమార్క కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
- జన సునామిగా తలపించిన నామినేషన్ ర్యాలీ
- నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న మహారాష్ట్ర మాజీమంత్రి అవినాష్ వజ్జార్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం బిడ్డ జలగం వెంగళ రావు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్య మంత్రి ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాకు బిపిఎల్, స్పాంజ్ ఐరన్ కంపెనీ, హెవీ వాటర్ ప్లాంట్, ఆనేక పరి శ్రమలు ఇచ్చింది. మళ్లీ ఆలాం టి అవకాశం ఖమ్మం జిల్లాకు రాబోతుంది. మధిర బిడ్డగా నన్ను మీరు ఆశీర్వదించి గెలిపిస్తే అలాంటి అభివృద్ధిని ఖమ్మం కు తీసుకువస్తానని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. గురువారం సిపిఐ తెలుగుదేశం పార్టీ బలపరిచిన మధిర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా భట్టి విక్రమార్క తహాశీల్దార్ కార్యాలయం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి వేలాది మం దితో జన సునామీ



తలపించే విధంగా మధిర పట్టణంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో మహారాష్ట్ర మాజీ మంత్రి ఎన్నికల పరిశీలకులు అవినాష్ వజ్జార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సభలో మిగతా 2లో..

## బూర్జువా పార్టీలకు
# ముల్లకర్ర సీపీఐ(ఎం)



- రాజకీయ దళారీలకు ప్రజా పోరాటాలకు పోటీ
- బీజేపీని ఓడించే శక్తి సీపీఐ(ఎం) ఒక్కటే..
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధి లేదు
- బీజేపీకి భయపడి బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోలేదు
- కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు హ్యాండిచ్చే పార్టీ
- ఖమ్మం, పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్.. బహిరంగసభలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:

అవకాశ వాద పార్టీలకు కాకుండా సీపీఐ (ఎం)కు వేసే ప్రతి ఓటు ఆయుధమని, మిగతా పార్టీలకు వేసే మిగతా 6లో..

## తుమ్మల వ్యాఖ్యలు
# సిగ్గుచేటు

- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరం బస్ డిపో వద్ద గల ఎంబీ ఫంక్షన్ హాల్ లో మేకల బిక్షమయ్య అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. నేడు మిగతా 6లో..



# నిర్బంధాలతో ఎన్నికల్లో గెలవలేరు







(మొదటి పేజీ తరువాయి..)

పొంగులేటి అభిమానులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఉదయం ఏడు గంటలకు ప్రాంతాల్లోనే పార్టీ శ్రేణులు ఐటీ దాడులను నిరసిస్తూ శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద ఆందోళనకు దిగారు. దీంతో ఆ ప్రాంతం జన సంద్రోహంతో ఆందోళన భరితంగా మారింది. ఎట్టకేలకు 10.40 గంటలకు ఐటి అధికారులు శ్రీనివాస్ రెడ్డిని నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లవలసిందిగా అనుమతించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. అనంతరం శ్రీనివాస్ రెడ్డి తన అభిమానులతో కలిసి రోటరీ నగర్, ఇందిరానగర్, ఇల్లందు క్రాస్ రోడ్, జడ్పీ సెంటర్ మయూరిసెంటర్, ఫ్లైఓవర్ బ్రిడ్జి కాలవోడ్డు మీదుగా రూరల్ ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకొని తుమ్మల నాగేశ్వరావు తో కలిసి పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఐ టి అధికారులు తనపై దాడి చేస్తాయని ముందే చెప్పిన విషయాలు గుర్తు చేశారు. బీఆరెఎస్ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని అందుకే బీజేపీతో కలిసి కాంగ్రెస్ శ్రేనులపై దాడులు నిర్వహిస్తుందని విమర్శించారు. సోదాలకు తాము భయపడేది లేదని తాము ఎలాంటి తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం ఏమాత్రం లేదని ఈ సందర్భంగా పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తదనంతరం ఆరు గ్యారెంటీలు అమలు చేసి ప్రజలందరికీ మరింత చేరువ అవుతుందని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ కొనసాగిస్తున్న అసమర్థ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పాలనకు బీజం వేయాలని తద్వారా ఇందిరమ్మ పాలనను

# జలగంకు వచ్చిన అవకాశం నాకు రాబోతోంది..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం బిడ్డ జలగం వెంగళరావు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాకు బిపిఎల్, స్పాంజ్ ఐరన్ కంపెనీ, హెవీ వాటర్ ప్లాంట్, ఆనేక పరిశ్రమలు ఇచ్చింది. మళ్లీ ఆలాంటి అవకాశం ఖమ్మం జిల్లాకు రాబోతుంది. మధిర బిడ్డగా నన్ను మీరు ఆశీర్వదించి గెలిపిస్తే అలాంటి అభివృద్ధిని ఖమ్మం కు తీసుకువస్తానని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. గురువారం సిపిఐ తెలుగుదేశం పార్టీ బలపరిచిన మధిర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా భట్టి విక్రమార్క తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి వేలాది మందితో జన సునామీ తలపించే విధంగా మధిర పట్టణంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో మహారాష్ట్ర మాజీ మంత్రి ఎన్నికల పరిశీలకులు అవినాష్ వజ్హార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రజలను కార్యకర్తలను, ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు

ఆ నాడు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జలగం వెంగళరావు ఉన్నందున నాగార్జునసాగర్ నీళ్లు ఖమ్మం జిల్లాకు రావడానికి సాధ్యమైందన్నారు. నేడు చదువుకున్న యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు, విద్యాసంస్థలు, వ్యవసాయ పరిశ్రమలు తీసుకు రావాలంటే మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. మీ బిడ్డగా విజ్ఞప్తి చేస్తున్న అనేక ప్రాజెక్టులు, పరిశ్రమలతో ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న పది అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, అందుకోసం కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన జలగం వెంగళరావుకు మాత్రమే సీఎల్పీ నేతగా పనిచేసే అవకాశం ఆనాడు దొరికిందని, ఆ తరువాత మధిర ఓటర్ల



ఆశీస్సులతో ఆ అదృష్టం తనకు కలిగిందన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించినందునే మధిర ప్రజలు ఇప్పుడు ఐదు వేళ్ళతో అన్నం తింటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పీజీలు, డిగ్రీలు ఉన్నత చదువులు చదివిన యువకులు కొలువులు రాకపోవడంతో రోజువారి కూలీలుగా పని చేసుకోవాల్సిన దుస్థితికి ఈ ముఖ్యమంత్రి కేసీఆర్ కారణమని మండిపడ్డారు. ప్రజల సంపద ప్రజలకు చెందకుండా అడ్డుపడిన దోపిడీ దారుడు, పెద్ద దుర్మార్గుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఇంటికి పంపిస్తేనే తెలంగాణకు భవిష్యత్తు ఉంటుందన్నారు.

నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రకటించిన ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని, ఉన్నత చదువులు చదివుతున్న విద్యార్థిణుకు బ్యాటరీ స్కూటీలు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంపదను దోపిడీ చేసినందువల్లే తెలంగాణ అభివృద్ధి జరగలేదన్నారు. పరిపాలనలో అపారమైన అనుభవం ఉన్నటువంటి నాయకుడిగా చెబుతున్నాను. ఆర్థిక దోపిడిని అరికడితే ఆరు గ్యారెంటీలను అమలు చేయడం పెద్ద కష్టమేమీ కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం లో దోపిడీ ఉండదు. అవినీతి రహిత పరిపాలన అందిస్తామని ఎలాంటి నిధులు కొరత లేకుండా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని వివరించారు.

ప్రపంచ ప్రజలు వచ్చి చూడాలని గొప్పలు చెప్పిన కాళేశ్వరం ప్రాజెక్టు బిఆర్ఎస్ ప్రభుత్వం కడితే పట్టుమని పది రోజులకే కృంగిపోయిందని, జాతీయ సేఫ్టీ డ్యాం అధికారులు ఇప్పుడు ఆ ప్రాజెక్టును పునరుద్ధరించాలని నివేదిక ఇచ్చారని చెప్పారు. నాగార్జునసాగర్ శ్రీశైలం ఎస్సారెస్పీ లాంటి భారీ నీటిపారుదల ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కడితే ఇప్పటికి చెక్కుచెదరలేదని. కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, అవినీతి రహిత పాలనకు ఇవి నిదర్శనమని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పట్టుమని పది రోజులకే కృంగిపోవడం బిఆర్ఎస్ పాలకులు ప్రాజెక్టు కేటాయించిన నిధులను పంచుకు తినడమే కారణమని దుయ్యబట్టారు.

అనేక హామీలు వాగ్దానాలు మాయమాటలు చెప్పి 10 ఏండ్లుగా మోసం చేసిన బిఆర్ఎస్ పాలన ఇక చెల్లదని రాష్ట్రంలో ప్రజల తిరుగుబాటు మొదలైందని, ఇక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దంచుదాం– దించుదామని ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు గజ్వేల్ లో ప్రజల నుంచి సెగ తాకడంతో కామారెడ్డికి పారిపోయాడని, ప్రజల సెగ తట్టుకోలేక ఆ పెద్దాయన పారిపోతేనే అతి గతి లేదని మధిరలో ఈయన ఎంత? అంటూ బిఆర్ఎస్ అభ్యర్థి పై పరోక్ష విమర్శలు చేశారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా తాను రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలను కదిలించి రాష్ట్ర సంపద దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ పాలకులపై అలుపెరుగని పోరాటం చేశానని వివరించారు. వందమంది కౌరవులు ఉన్నట్టుగా శాసనసభలో బిఆర్ఎస్ పాలకులు ఒకవైపు ఉంటే.. ఐదుగురు శాసనసభ్యులను వెంటపెట్టుకొని పాండవుల వలె అంతిమ విజయం మాదే అని గొంతు ఎత్తి మాట్లాడాటానికి అంత ధైర్యం ఇచ్చింది మధిర ఓటర్లు అని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఉన్నది ఆపధర్మ ప్రభుత్వమేనని, బిఆర్ఎస్ పాలకులకు ఏలాంటి అధికారులు లేవన్నారు. రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ఆగడాలకు ఇక భయపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. పోలీసులు, అధికార యంత్రాంగం బిఆర్ఎస్ కు తాబేదారులుగా పనిచేస్తామని అంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కి తాబేదారులుగా పనిచేసే అధికారుల లెక్కలు అధికారంలోకి వచ్చాక లెక్కతీస్తామన్నారు. నెల రోజుల్లో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిర నియోజకవర్గం దశా దిశా నిర్దేశం చేసే విధంగా ఉండేందుకు ప్రజలు నాలుగో సారి నాకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేసే క్రమంలో మధిర బిడ్డగా ఎక్కడ తలదించలేదు. తల ఎత్తుకునే విధంగానే పనిచేశానని వెల్లడించారు.

# ఓటమి భయంతోనే ఐటీ దాడులు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు
- బీజేపీ, టీఆర్ఎస్ రాజకీయ వ్యభిచారం
- ప్రజా ఆశీస్సులు మెండుగా ఉన్న నేత పొంగులేటి
- ప్రజల ఆకాంక్షతో ఇందిరమ్మ రాజ్యం రావడం తథ్యం..

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి



ఓటమి భయంతోనే బిజెపి టిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఐటి దాడులకు దిగజారుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు డాక్టర్ కోటా రాంబాబు విమర్శించారు ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లా డుతూ టిఆర్ఎస్ బిజెపి పార్టీలో పైకి విమర్శలు చేసుకుంటూ చీకట్లో చేతులు కలుపుకొని రాజకీయ వ్యభిచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. రెండు పార్టీలు అధికార మదంతో విర్రవీగుతూ ప్రజలకు సుభిక్ష పాలన అందించకుండా ప్రజా సొమ్ము దోపిడీకి సిద్ధపడ్డారని విమర్శించారు. ఈ రెండు ప్రభుత్వాలపై ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయి వారిని ఇంటికి పంపించేందుకు సిద్ధమయ్యారని ఆయన అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్గా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా దీవెనలతో ఈ రెండు పార్టీలను ఇంటికి పంపించే ప్రయత్నం చేస్తున్నాడని అక్కసుతోటే ఆయనపై ఐటి దాడుల పేరుతో బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు మీరు ఎన్ని దాడులకు సిద్ధపడిన మీ రాజకీయ వ్యభిచారాన్ని బట్టబయలు చేసి ఆయన ప్రజాక్షేత్రంలో గెలుపొంది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించటం ఖాయమని మరో నెల రోజుల్లో రెండు పార్టీలకు చెంపపెట్టుల ఆయన ప్రజా దీవెనలతో గెలిచి నిలబడతారని ఇలాంటి దాడులకు భయపడే వ్యక్తి కాదని రెండు పార్టీలు గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. ఆయనకు మేమంతా కూడా అండగా ఉన్నామని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా కూడా ప్రజా నాయకుడికి ఏమిటి ఈ కష్టాలు అని మనో వేదనతో లోపల కుమిలిపోతున్నారని, రేపు వారు ఓటుతో ఈ పార్టీలకు బుద్ధి చెప్పి అత్యధిక మెజార్టీతోటి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని గెలిపించి వారు రుణం తీర్చుకోవాలని చూస్తున్నారని తెలిపారు.



## మదన్‌లాల్ సమక్షంలో 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

– కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భానోత్ మదన్‌లాల్

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి కండవు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నివేళ అండగా ఉంటానని ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధిలో మీరందరూ భాగస్వామ్యం కావడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతోంది..

- కరెంట్ కష్టాలు లేని తెలంగాణ రాష్ట్రం
- అభివృద్ధికి కేరాఫ్ కేసీఆర్..
- మదన్ మదన్‌లాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- వైరాలో ఎంపీ నామ నాగేశ్వరరావు..

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంది ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కరెంటు కష్టాలు లేవు అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు, గురువారం వైరా లో స్థానిక రింగ్ రోడ్డు వద్ద జరిగిన సమావేశంలో సభలో వైరా నియోజకవర్గ బిఆర్ఎఫ్ పార్టీ అభ్యర్థి బానోత్ మాదన్‌లాల్, ఎమ్మెల్యే రాములు నాయక్‌తో కలిసి ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మదన్‌లాల్ రాములు నాయక్ ఇద్దరు జొడెడ్లు,వైరా ఇంతకు ముందు ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా వుంది తెలంగాణ ఎర్పడకు ముందు కరెంట్ కష్టాలు చెప్పానేనివి,తెలంగాణ వచ్చిన తర్వాత నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతుంది.తెలంగాణ జరుగుతున్న అభ్యర్థి దేశంలో ఏ రాష్ట్రంలో జరగడం లేదు.మదన్ లాల్ ను గెలిపించుకుంటే అభివృద్ధి కీ ఎలాంటి ధోకా లేదు. మదన్ లాల్ కారు గుర్తు పై ఓటు వేసి బారి మేజర్టి తో గెలిపించాలి అన్నారు. వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయడం ధ్యేయంగా పని చేస్తున్నా బీఆర్ యస్ శ్రేణులు కృతజ్ఞతలు.ఏ గ్రామంలోని పోయిన ప్రజలు బ్రాహ్మరథం పడుతున్నారు. తెలంగాణ కి ముందు తెలంగాణ తర్వాత పరిశీలించండి,పింఛన్ పెంచిన ఘనత కేసీఆర్ ది,.కేసీఆర్ వచ్చిన తర్వాత రైతు బంద్,దళిత బంద్,కేసీఆర్ కీట్,గొర్రెల పంపిణీ,మిషన్ భాగీరథి,మిషన్ కాకతీయ,ప్రాజెక్టులు నిర్మాణం,కంటి వెలుగు,24 గంటల కరెంటు, రైతు భీమ మరియు మరికొన్ని సంక్షేమ పథకాలు వచ్చినవి.వారెంటీ లేని వారు గ్యారంటీ గురించి మాట్లాడుతున్నారు,ఖమ్మం జిల్లా కు సీత రామా ప్రాజెక్టు ఏర్పాటు, ప్రభుత్వ హాస్పటల్ కార్పోరేట్ వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్,కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు పై పలు రాష్ట్రాల ప్రజలు పాలకులు అధ్యయనం చేస్తున్నారు.మీలో ఒకడిగ సెవ చేసే భాగ్యం కలిపించే అందుకు కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలి అన్నారు.ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి అవుతారు, మదన్ లాల్‌ను గెలిపిస్తె అభివృద్ధి జరుగుతుంది. కొంత మంది స్వార్ధపరులు మాట్లాడుతున్నా మాటలు వారి వివేకం కి వదిలేస్తున్న జంపు జిలనిల గురించి అవసరం లేదు.మైడి రాష్ట్రం అభివృద్ధి లో వెనక ఉంది తెలంగాణ అభివృద్ధి లో ముందు ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో ద్వంద వైఖరి వల్లే కాంగ్రెస్‌లోకి మున్సిపల్ ఛైర్మన్

- అంతుచూస్తానంటూ హరిసింగ్ బెదిరింపులు సరికావు: ఎంపీపీ
- కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తుమ్మల, కోరం..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



మాజీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వం రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య నేడు ఇల్లందు మున్సిపల్ ఛైర్మెన్ శ్రీ.దమ్మాల పాటి వెంకటేశ్వర్లు గారి నివాసంలో ప్రత్యేక భేటీ నిర్వహించిన అనంతరం, మున్సిపల్ ఛైర్మెన్ ధమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు వార రవి, అంకేపాక నవీన్, మొగిలి లక్ష్మీ, కోబిఆప్షన్ సభ్యులు నాగమణి,సుభాష్ నగర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఆళ్ళ నాగేశ్వరరావు, గుమ్మడి అపర్ణ, భూక్యా కమల, వజ్జ శ్రీనులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ.. ఏపార్టీకైనా నాయకులు కార్యకర్తలే బలం అని,కార్యకర్తలను విస్మరించిన పార్టీలు గానీ, ఎమ్మెల్యేలు గానీ చిరస్థాయిగా రాజకీయాల్లో నిలదొక్కుకున్న దాఖలాలు లేవని, చిన్న చిన్న మనస్పర్థలు తలెత్తినప్పుడు కూర్చుని సరిచేసుకోవాలే తప్ప, అంతుచుస్తామంటూ బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తే ఎక్కువ కాలం ప్రజా సేవలో నిలువలెరని,ఓటమి భయంతోనే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ కేసులు,దౌర్జన్యాలు చేస్తున్నారని, ప్రతీ ఒక్క బీఆర్ఎస్ పార్టీ బాధితులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తూ, డిసెంబర్ మూడవ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గారిని అత్యధిక మెజారి టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీమతి.అనసూర్య,పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డా డానియెలు,పులి సైదులు, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ జాఫర్, అరెం కిరణ్, జిల్లా నాయకులు జానీ భాయ్, మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న,సర్పంచులు పాయం స్వాతి, పాయం లలిత, కల్తీ పద్మ, తాటి చుక్కమ్మ, తిరుపతి,ఎంపీటీసీలు మండల రాము,పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ శాఖల అధ్యక్షులతో పాటుగా,పట్టణ, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తెల్లం వెంకట్రావు

భద్రాచలం, కెరటం న్యూస్ ప్రతినిధి:

గురువారం భద్రాచలం రిటర్నింగ్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ తెల్లం వెంకట్రావు గారు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ తో కలిసి నామినేషన్ ను వేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుచ్చయ్య, తాండ్ర వెంకటరమణ, ఆడిటర్ గంట కృష్ణ పాల్గొన్నారు.



# నా గెలుపు ప్రజల గెలుపు

- ఎమ్మెల్యేని చేస్తే సేవకుడిగా ఉండి పనిచేస్తా..
- సామాన్యుడు ప్రజా ప్రతినిధి అయితేనే మధిర ప్రజలకు మేలు
- మధిరలో గులాబీ జెండా ఎగరవేస్తాం..
- విలేకర్ల సమావేశంలో మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి :**

సామాన్య కుటుంబాలనుంచి వచ్చిన తాను ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలు సమస్యలు తెలిసిన వానిగా మరోసారి మీ ముందుకు వచ్చానని తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మీలోనే ఉంటూ మీకోసం పనిచేస్తానని, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధిలో భాగస్వామినౌతానని మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు ప్రజలను అన్నారు. రాష్ట్ర విత్తనాభి వృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావుతో కలిసి గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో ఈ సారి జరగబోయే ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా తన పట్ల ప్రజలు మద్దతుగా నిలవనున్నారని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తి మధిరకు చేసింది శూన్యమని, కనీసం ప్రజలకు అందుబాటులో కూడా లేరని అన్నారు. భట్టి విక్రమార్క మాయమాటలు మధిర నియోజకవర్గ ప్రజలు నమ్మరని ఆయన తెలిపారు. మధిర నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందో లేదో భట్టి విక్రమార్క చెప్పాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రతిపక్షాలకు అవకాశాలు ఇవ్వకుండా అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వాటిని బట్టి విక్రమార్కు తానే పోరాడి సాధించినట్లు చెప్పుకోవటం అవివేకం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క స్థానికంగా ఉండక పోవడంతో ప్రజల నుండి విమర్శలు రావడంతో అహంకారంతో మాట్లాడుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని నాలుగేళ్లుగా ప్రజల కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేశానని, తన పనిని విశ్వసనీయతను గుర్తించి మధిర శాసనసభ్యునిగా పోటీ చేసేందు కు తనకు మరో అవకాశాన్ని కల్పిం చారని లింగాల పేర్కొన్నారు. సామాన్యుడైన తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రజలు ఎంతో ఆకాంక్షతో ఉన్నారన్నారు. మూడుసార్లు అవకాశం ఇచ్చిన వ్యక్తి ఎన్నికల అప్పుడు తప్ప మిగిలిన కాలంలో కనిపించలేదని, నాలుగేళ్లుగా మీ మధ్యనే ఉంటూ మీకోసం పనిచేస్తున్న తనకు ఒకసారి అవకాశం కల్పించాలని, ఈ విషయమై ప్రజలు ఆలోచన చేయాలని ఆయన కోరారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో మధిర గడ్డపై గులాబీ జెండా ఎగుర వేద్దాం అన్న ఆకాంక్ష లక్ష్యం పార్టీ శ్రేణుల్లోనూ ప్రజల్లోనూ కనిపిస్తున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య నుండే లింగాల కమల్ రాజుని గెలిపించాలని ఆయన కోరారు. కమల్ రాజ్ గెలిస్తే మధిర మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికే కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను మరింత చేరువ చేసే దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పెన్షన్లతో పాటు రూ.400కే గ్యాస్ సిలిండర్ ప్రతి మహిళకు 3000 రూపాయల పెన్షన్ రైతుబంధు కింద 16 వేల రూపాయలను అందించేందుకు సిద్ధమయ్యారని ప్రజలు ఆలోచించి తమ ఓటును సద్వినియోగం అయ్యే దిశగా బిఆర్ఎస్ పార్టీకి వేయాలని కోరారు. అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు రానున్న ఎన్నికల్లో లింగాల కమల్ రాజుని గెలిపిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి సీసీబీ ఉపాధ్యక్షులు దొండపాడు వెంకటేశ్వరావు ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిత్తారి నాగేశ్వర రావు, మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా తమ్మినేని నామినేషన్ వేడుక

- పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయం: తమ్మినేని

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

పాలేరు సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం నామినేషన్ వేడుక అట్టహాసంగా జరిగింది. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్,కూసుమంచి, తిరుమలయాపాలెం, నేలకొండపల్లి మండలాల్లోని సీపీఎం శ్రేణులు ఎర్ర చొక్కాలు,ఎర్ర చీరలు ధరించి భారీ సంఖ్యలో నామినేషన్ కు హాజరయ్యారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ అనంతరం పెవిలియన్ గ్రౌండ్ నుంచి భారీ ర్యాలీగా తల్లి తమ్మినేని కమలమ్మతో నడుచుకుంటూ ఖమ్మం రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో తమ్మినేని నామినేషన్ పత్రాలను అందజేశారు.నామినేషన్ అనంతరం తమ్మినేని మాట్లాడుతూ పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రశ్నించే గొంతుకలను చట్టసభల్లోకి పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,బి. వెంకట్,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పాలేరు నియోజ కవర్గ ఇంచార్జ్ బండి రమేష్, సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, కూసుమంచి మండల కార్యదర్శి రమణారెడ్డి, తిరుమలయాపాలెం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నేలకొండపల్లి మండల కార్యదర్శి కేవీ రెడ్డి,తెల్దారు పల్లి సర్పంచ్ సిద్దినేని కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




### పలు ఆలయాల్లో కుటుంబ సమేతంగా

## పూజలు చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** గౌరవ సిఎల్పీ నేత భట్టి విక్రమార్క గారు ఈరోజు నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా వైరా శబరి నగర్ లోని అయ్యప్ప దేవాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లించుకుని వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఆ తర్వాత స్థానిక సాయిబాబా ఆల యంలో పూజలు నిర్వహించారు. భట్టి విక్రమార్క గారి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. కృష్ణాజిల్లా నెమలి గ్రామంలో శ్రీకృష్ణ దేవాలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. అక్కడి నుంచి నేరుగా మధిరకు క్యాంపు కార్యాలయానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మల్లు నందిని విక్రమార్క, కుమారుడు మల్లు సూర్య విక్రమాధిత్య, వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్, ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



### నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి

## లింగాల కమల్ రాజు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు అనంతరం నామినేషన్ దాఖలు చేసిన లింగాల
- మొత్తం నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేసిన బీఆర్ఎస్ పార్టీ





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆశీస్సులతో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లింగాల కమల్ రాజు గురువారం నాడు నామినేషన్ దాఖలు చేశారు నామినేషన్ కార్యక్రమానికి ముందు తన సొంత గ్రామం కోష్టాల సహా మధిర లోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కొద్ది మందితో మధిర పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు... లింగాల కమల్ రాజు తరపున మొత్తం నాలుగు నామినేషన్ల సెట్లను బీఆర్ఎస్ పార్టీ దాఖలు చేసింది.



# వామపక్ష, ప్రజాస్వామ్య లౌకిక పోరాట శక్తులను బలపరచండి

- మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కరరావును భారీ మెజార్టీతో గెలిపించండి
- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబా, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:**

మండల పరిధిలోని రావినూతల, చొప్పకట్లపాలెం గ్రామాలలో బుధవారం సిపిఎం జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబా సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు



హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మదీర నియోజకవర్గంలో సిపిఎం పార్టీ తరపున పోటీ చేస్తున్న పాలడుగు భాస్కరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలియజేశారు. వామపక్ష ,ప్రజాస్వామ్య , లౌకిక సామాజిక పోరాట శక్తులను బలపరచండి అంటూ బిజెపి అభ్యర్థులను ఓడించాలని పేర్కొన్నారు. సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేస్తామని, అటవీ ప్రాంతంలో నివాసం ఉంటు భూములు సాగు చేస్తున్న పేదలకు పట్టాలు ఇస్తామని, 2003 చట్ట ప్రకారం ప్రభుత్వ భూములు కోల్పోయిన నిర్వాసితులకు, అసైన్డ్ భూములకు పరిహారం ఇస్తామని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు, ఇండ్ల నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని, ఉపాధి హామీ చట్టాన్ని సమగ్రంగా అమలు చేస్తామని, సంవత్సరం పొడవునా అర్హులైన వారందరికీ పని కల్పిస్తామని, పట్టణ ప్రాంతాలకు కూడా ఈ చట్టాన్ని వర్తింప చేస్తామని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులతో పాటు రాష్ట్ర బడ్జెట్ నుండి కూడా నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తామని, కుల మత ఘర్షణను నివారించి నేరాలకు బాధ్యులైన వారిని శిక్షించి బాధితులకు రక్షణ కల్పిస్తామని, పారిశ్రామిక రంగం ద్వారా కనీస వేతనం 26 వేల రూపాయలకు తగ్గకుండా నిర్ణయిస్తామని, కార్మిక చట్టాల అమలుకు తగు చర్యలు తీసుకుంటామని, సమాన పనికి సమాన వేతనం కల్పిస్తామని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, ప్రభుత్వ శాఖలోని ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేస్తామని, ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ నాయకులు డాక్టర్ గోపి, రావినూతల మాజీ ఎంపీటీసీలు గండు సైదులు, తాళ్లూరి బాబు, రావినూతల ఒకటో వార్డు మెంబర్ లావూరి వెంకటేశ్వర్లు, నాయకులు దొండపాటి వెంకటేశ్వరరావు, దొండపాటి సత్యనారాయణ, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## భట్టి నామినేషన్‌కు తరలిన సీపీఐ శ్రేణులు

**– భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచన**

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర నియోజవర్గ శాసనసభ ఎన్నికకు కాంగ్రెస్, సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేయనున్న మల్లు భట్టీవిక్రమార్క నామినేషన్ కార్యక్రమానికి గురువారం సిపిఐ శ్రేణులు రాపల్లి, బ్రాహ్మణపల్లి, కలకోట, రాయన్నపేట గోవిందాపురం(ఎల్), ముష్టికుంట్ల, రామాపురం, బోనకల్ గ్రామాల నుండి పెద్ద ఎత్తున గురువారం తరలి వెళ్లారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసే మల్లు భట్టివిక్ర మార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నామినేషన్‌కు తరలి వెళ్లిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, సిపిఐ మండల నాయకులు ఏనుగు రవికుమార్, వల్లెబోయిన భద్రం, పోతగాని మల్లయ్య ,గార్లపాటి ప్రభుదాస్, ఏనుగు రామకృష్ణ, గుడిదే కృష్ణ,తమ్మారపు వెంకటేశ్వర్లు, యంగల పెద్ద రమేష్, ఏలూరి పూర్ణచంద్, తోటపల్లి కొండలరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## లక్ష్మీనగరంలో అయ్యప్ప స్వామి విగ్రహావిష్కరణ

**కెరటం న్యూస్ నవంబర్ 9 దుమ్ముగూడెం:**

దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీ నగరం లో శ్రీ దాసాంజనేయ దేవస్థానంలో గురువారం అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు గురు స్వామి జీరి సత్యనారాయణ ఆధ్వర్యంలో అర్చకులు రాజగోపాలచార్యులు కన్య స్వాములచే అయ్యప్ప స్వామి విగ్రహావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ కలశ పూజ 40 మంది అయ్యప్ప దీక్ష పరులచే పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అల్లాడి వెంకటేశ్వరరావు వేముల శ్రీను పూదోట శ్రీను పంపన పవన్ కాకి భాస్కర్ రెడ్డి పతివాడ జగదీష్ డింగి నాగేశ్వరరావు శివ వంశి కన్నె స్వాములు చింటూ కర్ణాకర్ ఎల్లోజి స్వాములు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల రాజ్యసాధనే ధర్మ సమాజ్ పార్టీ లక్ష్యం

**కెరటం న్యూస్ నవంబర్ 9 దుమ్ముగూడెం:**

స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్నా... సమాజంలో విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు వంటి కనీస అంశాలకు కూడా నోచుకోని ఎస్సీ, ఎస్టీ, బీసీ అణగారిన వర్గాల రాజ్యాధికారం లక్ష్యంగా తెలంగాణలో ధర్మసమాజ్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగానే 2023 అసెంబ్లీ ఎలక్షన్లో భద్రాచలం నియోజకవర్గం లో రవ్వ భద్రమ్మ గారిని అసెంబ్లీ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది అని ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కోఆర్డినేటర్ జీలకర్ర చంటి మహారాజ్ ఇరుగు క్రాంతి మహారాజ్ అన్నారు గురువారం ములకపాడు సెంటర్ లో అంబేద్కర్ వ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూ ఆ పార్టీ ప్రచార రథాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నుండి మండలంలో ముమ్మారంగా ధర్మసమాజ్ పార్టీ మేనిఫెస్టోను, సిద్ధాంతాలను, ప్రజల్లోకి తీసుకువెళ్లి మా అభ్యర్థిని గెలిపించుకుంటామని జీలకర్ర చంటి ఇరుగు క్రాంతి లు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రవి మహారాజ్ రామ్ కరణ్ మహారాజ్, కిరణ్, శ్రీకాంత్ ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి విద్యారంగాలకు ప్రత్యేక జీవోలు రూపొందించాలి

- ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు జయబాబు

**కెరటం న్యూస్ నవంబర్ 9 దుమ్ముగూడెం:**

ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలు అభివృద్ధి చెందాలంటే ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి విద్యా రంగాలకు ప్రత్యేక జీవో రూపొందించాల్సిన అవసరం ఉందని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జయ బాబు జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం ఐదవ షెడ్యూల్ ట్రైబల్ కు సంబంధించిన



అనేక నిబంధన చేస్తూ రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని ఆ నిబంధనలు అన్నింటిని పాలక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే వెనుకబడిన షెడ్యూల్ ట్రైబల్ అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. 2012 నుంచి ప్రారంభమైన ఏటిఏ ఉపాధ్యాయ సమస్యలపై పోరాటాలు చేస్తూ అనేక సమస్యల పరిష్కారం అనేక విజయాలు సాధించిందని గుర్తు చేశారు. జాతి అభివృద్ధి కొరకు ప్రతి ఆదివాసి ఉపాధ్యాయులు ఏటిఏ సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కురుసం రవి, ఏటిఏ నాయకులు మచ్చ బాబురావు, కారం శ్రీనివాస్, శ్రీను, పులిబోయిన మధుబాబు, వినోద్, రాంబాబు, భద్రమ్మ, సుశీల పాల్గొన్నారు.

## కోలాహలంగా బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు నామినేషన్

- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు అభిమానులు
- భద్రాచలం పట్టణంలో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేసిన డాక్టర్ వెంకట్రావు

**కెరటం న్యూస్, నవంబర్ 9 దుమ్ముగూడెం:**

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డా. తెల్లం వెంకటరావు నామినేషన్ కార్యక్రమం వేలాది కార్యకర్తల పార్టీ శ్రేణుల అభిమానుల సమక్షంలో కోలాహలంగా ఉత్సాహంగా జరిగింది డాక్టర్ తెల్లం వెంకట్రావు గురువారం ఆర్డిఓ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి మంగీలాలకు అందజేశారు దీనికి ముందు. ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తో కలిసి ఆయన భద్రాచలం శ్రీ



సీతారామ చంద్ర స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనేక మండలాల నుండి వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు కార్యకర్తలు



నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులతో భద్రాచలం పట్టణం గులాబీ మయంగా మారింది ప్రధాన వీధుల గుండా డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపు భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి మలుపు అని కారు గుర్తుకే ఓటేయాలని కారు డాక్టర్ కారు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు తదితర నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు నామినేషన్ సందర్భంగా పలువురు విజయం తథ్యం అని ఆశీర్వదించగా కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చయ్య, తాండ్ర వెంకటరమణ, కృష్ణ, రమేష్ గౌడ్, అధ్యక్షులు రాజారావు, తిరుపతిరావు, సత్యనారాయణమూర్తి, జడ్పిటిసి సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూర్జువా పార్టీలకు ముళ్లకర్ర సీపీఐ(ఎం)





(మొదటిపేజీ తరువాయి..)

ఓటు బేరమని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. సీపీఐ (ఎం)కు వేసే ఓటు పోరాటానికి, రెండో ఓటు అవకాశవాద పార్టీలను కడిగిపారేసేందుకు అన్నారు. వామపక్షాల అవసరమేంటో రుజువు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బూర్జువా పార్టీలకు సీపీఐ(ఎం) ముళ్లకర్ర అన్నారు. అవకాశవాద పార్టీలకు గుణంపాఠం చెప్పాలన్నారు. ఖమ్మం, పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా స్థానిక పెవిలియన్‌గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన బహిరంగసభలో రాఘవులు ప్రసంగించారు. నీటి వనరుల కోసం పాదయాత్ర చేసిన ఘనత సీపీఐ (ఎం) అభ్యర్థులకే ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసింది కూడా తమ పార్టీ అభ్యర్థులేనన్నారు. డబ్బులులి సంపాదించుకొని, ఆ డబ్బులను ఏం చేసుకోవాలో అర్థం కాకుండా ఓట్లు కొనుగోలు చేసే వాళ్లను ఓడిరచాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోవాలంటే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలను గెలిపించకూడదన్నారు. వామపక్షాలను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీని ఓడిరచమనే సీపీఐ(ఎంఎల్) కాంగ్రెస్‌కు ఓట్లేయమనడం సహేతుకం కాదన్నా రు. వామపక్షాలకు కాకుండా బూర్జువా పార్టీలకు ఓట్లేస్తామ నడం సరికాదన్నారు. వామపక్షాలు కాకుండా ఇంకా ఎవరు ఆలోచన చేస్తారన్నారు. రాజకీ యాలను ఉద్యమ రాజకీయా లుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. పదవులను అనుభవించడానికి కాదు... వాటి కోసం వెంపర్లాడాల్సిన అవసరం లేదన్నారు. అత్యధిక ఓట్లు సాధించి...సీపీఐ(ఎం)కు ఉన్న బలాన్ని రుజువు చేయాలని కోరారు.

**శాసనసభలో కమ్యూనిస్టులు లేనిలోపం కనిపిస్తోంది..**

తెలంగాణ శాసనసభలో కమ్యూనిస్టులు లేనిలోపం కనిపిస్తుందన్నారు. ఒక్క కమ్యూనిస్టు ఉన్నా ఆ శాసనసభ రూపు రేఖలే మారిపోతాయన్నారు. శాసనసభ ప్రజావేదికగా కాకుండా బూతుల వేదికగా మారిందని తెలిపారు. అస్సలు సమావేశాలే జరపకుండా ప్రజాస్వామ్యాన్నే ఖూని చేసే పద్ధతి కొనసాగుతుందన్నారు. శాసనసభలో కమ్యూనిస్టు ఎమ్మెల్యే ఒక్కరున్నా ప్రజా వేదికగా మారుతుందన్నారు. పరస్పరం నిందించుకునే బూర్జువా పార్టీలకు ముళ్లు కర్రలాగా పనిచేస్తుందన్నారు. మిగతా పార్టీల అభ్యర్థులకు డబ్బుల సంచులు ఉండొచ్చు...అంతుమించి అవకాశవాదం ఉండొచ్చు...ఇవ్వాళ ఏ పార్టీలో ఉన్నారో...రేపు ఏ పార్టీలో ఉంటారో కూడా వారే చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. రాజకీయాలతో మ్యూజికల్ చైర్స్ ఆడుకునే వాళ్లను గెలిపించుకోవాలా? నిరంతరం ప్రజలు, ప్రజా ఉద్యమాల కోసం పనిచేసే వాళ్లను గెలిపించుకోవాలా? ఆలోచన చేయాలన్నారు. మార్క్సిస్టు పార్టీని బలహీనం చేసి తమ అక్రమాలను అడ్డూ అదు పులేకుండా కొనసాగించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ లక్ష్యానికి మనం అవకాశం ఇద్దమా? ప్రజల తరపున పోరాడే వారిని గెలిపించుకుందామా? అని ప్రశ్నించారు. ప్రజలు చారిత్రక నిర్ణయాన్ని తీసుకుని సీపీఐ(ఎం) అభ్యర్థులను బలపరచాలని కోరారు.

**బీజేపీని ఓడిరచడమే లక్ష్యం..**

దేశంలో బీజేపీని ఓడిరచాలనే లక్ష్యంతో ఒకరికొకరు పడని పార్టీలను కూడా సీపీఐ(ఎం) ఐక్యం చేస్తుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్న ప్రతి ఒక్కర్నీ ఆహ్వానించేలా తమ పార్టీ విధానాన్ని రూపొందించుకున్నామన్నారు. కేరళలో కాంగ్రెస్, బెంగాల్‌లో తృణమూల్‌తో తగాదాలున్నా బీజేపీని ఓడిరచేందుకు సహకరిస్తున్నామన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కొంత ప్రయత్నం చేసిందన్నారు. అలాంటి స్థితిలో మునుగోడులో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ గొప్ప పార్టీ అనో...ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తెస్తా ఉందనో? ప్రజలకు మేలు చేస్తూ ఉందనో? కాదన్నారు. రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసింది సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. పోడు పోరాటం ఎవరు చేశారు? ఇళ్ల స్థలాల గురించి పోరాటాలు చేస్తుంది సీపీఐ(ఎం) కాదా?, కేసులు పెడుతుంది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు.

**బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి లేదు..**

బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీని ఓడిరచడానికి బీఆర్ఎస్ ఏమైనా పని కొస్తుందేమో..! అనుకున్నామన్నారు. ఇండియా కూటమిలో భాగస్వాములు కాబట్టి సీపీఐ(ఎం)తో ఎలా కలుస్తామని బీఆర్ఎస్ ప్రశ్నించిందన్నారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కుని ఉందని, బీజేపీకి భయపడి కమ్యూనిస్టులతో పొత్తుకు బీఆర్ఎస్ ముందుకు రాలేదన్నారు. రేపు ఎన్నికలయ్యాక కాంగ్రెస్ ఊపు ఉంటే దాని చంకన, లేదంటే బీజేపీ ఊపు ఉంటే దాని చంకన కేసీఆర్ ఎక్కుతాడని రాఘవులు అన్నారు. గతంలో కాంగ్రెస్ మంత్రివర్గంలోనూ టీఆర్ఎస్ లేదా? ఎవరెన్ని చేసినా అఖిల భారతస్థాయిలో బీజేపీ వ్యతిరేక పోరాటానికి కలిసి వస్తారని తప్ప...ఏదో ఒరగబడుస్తారని కాదన్నారు.

**ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు ఊడిగం చేయాలా?**

కాంగ్రెస్ వ్యవహారం కూడా మనకు తెలియంది కాదన్నారు. కాంగ్రెస్ అనే ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చిందన్నారు. కేరళలో సీపీఐ(ఎం)ను ఓడిరచాలని...తెలంగాణలో కమ్యూనిస్టుల ఉనికి లేకుండా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నా...ఆ పార్టీ కన్నా బీజేపీ ప్రమాదకారి కాబట్టి కాంగ్రెసున్న ఇండియా కూటమిలో ఉన్నామన్నారు. అంబాని, అదానీలు తప్ప ఈ దేశంలో ఎవరూ లేనట్టు బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక్క స్థానం కూడా లేకుండా ఎక్కడికి పోవాలన్నారు. వారికి ఊడిగం చేయడానికి పోవాలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తరపున ఇప్పుడు పోటీ చేస్తున్నవాళ్లు గతంలో ఎక్కడున్నారు...రేపు ఏ పార్టీలో ఉంటారో వాళ్లకైనా తెలుసా? అని ప్రశ్నించారు. వీళ్లు రాజకీయ దళారీలు తప్ప నాయకులు కాదన్నారు. కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు...హ్యాండ్ ఇచ్చే పార్టీ అన్నారు. బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉందా? అని ప్రశ్నించారు. పదవులు, అధికారం తప్ప బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు కూడా లేదన్నారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి ఒక్క సీపీఐ(ఎం)కు మాత్రమే ఉందన్నారు. ధనవంతులు, కార్మికులు, వ్యవసాయదారులు, కార్పొరేట్లు, ఉత్పత్తిదారులు దోపిడీదారులకు మధ్య పోటీ ఇదని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు బి.వెంకట్ అన్నారు.

**సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటాం: తమ్మినేని**

**ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపిస్తే సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పొత్తుల విషయంలో అనుసరించిన మోసపూరిత వైఖరీని ఆయన వెల్లడిరచారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి అభ్యర్థులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, వై.విక్రమ్, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.**

# సత్తుపల్లిలో వెంకటవీరయ్య నామినేషన్

## హాజరైన ఎంపీలు రవిచంద్ర, నాగేశ్వరరావు, పార్థసారథి రెడ్డి

**సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, రాజ్యసభలో తన సహచర సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలతో కలిసి సత్తుపల్లిలో పార్టీ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరయ్యారు.అంతకు పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు,వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.ఆ తర్వాత బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర ఎంపీలు రవిచంద్ర, నాగేశ్వరరావు, పార్థసారథి రెడ్డిలతో కలిసి దేవాలయం వద్ద నుంచి వందలాది మంది బీఆర్ఎస్ శ్రేణులు వెంట రాగా పాదయాత్రగా ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ ఆఫీసర్ అశోక్ చక్రవర్తికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.ఈ సందర్భంగా మునిసిపల్ ఛైర్మన్ మహేష్, ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఉమా మహేశ్వర రావులు ఉన్నారు. పాదయాత్రలో నియోజకవర్గంలోని అన్ని మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితర ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.



# తుమ్మల వ్యాఖ్యలు సిగ్గుచేటు

(మొదటిపేజీ తరువాయి..)

ఖమ్మంలో ఎంత దౌర్భాగ్యం పట్టింది అంటే నేను చేసిన అభివృద్దిని తాను చేసినట్లు చెప్పుకుంటున్నారు కాంగ్రెస్ అభ్యర్థి. అసలు నువ్వు మొన్నటి దాకా ఎక్కడ ఉన్నావు.. ఏక్కడ పోటీ చేశావు.. ఏక్కడ రాజకీయం చేశావు.. ఇప్పుడు ఖమ్మం వచ్చి ఇక్కడ అంతా నేనే చేసా అని చెప్పడం సిగ్గు పడాలని అన్నారు. పోటీ చేసిన ప్రతి సారి పక్క చూపులు చూసిన వ్యక్తి తుమ్మల.. నేను ఇక్కడే ఉన్న.. ఇక్కడే ఉంటా కూడా..అని వ్యాఖ్యానించారు.

పాలేరులో చెల్లని రూపాయి ఖమ్మంలో చెల్లుతదా.. ఇక్కడ ప్రజలు నిన్ను వొద్దు అనుకునే కదా ఇక్కడి నుండి పంపిస్తే పాలేరు పోయావ్.. ఇంకా మల్లీ ఏ మొహం పెట్టుకుని వచ్చాడో అతనికే తిలియాలి అన్నారు. నాకు వచ్చిన మంత్రి పదవిని పూర్తిగా ప్రజల కోసమే వినియోగించి అభివృద్ధి చేసామని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్, గడ్డపనేని సాంబశివ రావు, పారా నాగేశ్వర రావు, పొన్నం వెంకటేశ్వర్లు, జక్కుల లక్ష్మయ్య, అమరగాని వెంకన్న, దోకుపర్తి సుబ్బారావు, వెంకట రమణ తదితరులు ఉన్నారు.